02-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరిప్పుడు ఈశ్వరీయ ఖజానాలతో పాలింపబడుతున్నారు, మీ కర్తవ్యము - జ్ఞాన ఖజానాను పంచి అందరి కళ్యాణం చేయడము"

ప్రశ్న:- మాయ యొక్క గ్రహచారం రావడంతో పిల్లలు ఏ అద్భుతమైన ఆటను ఆడతారు?

జవాబు:- ఎప్పుడైతే గ్రహచారం వస్తుందో, అప్పుడు ఇటువంటి ఉన్నతోన్నతమైన తండ్రిని, టీచర్ ను మరియు సద్గురువును, ముగ్గురినీ మర్చిపోతారు. విచిత్రం ఏమిటంటే మంచి-మంచి నిశ్చయబుద్ధి కల పిల్లలు కూడా, మేము నమ్మము అని అంటారు. ఆశ్చర్యం కలిగేలా వింటారు, వినిపిస్తారు, పారిపోతారు. ఈ రోజు మమ్మా, బాబా అని అంటారు, రేపు మాయమైపోతారు. అసలు తెలియను కూడా తెలియదు, కానీ బాబా అంటారు - మళ్ళీ అందరూ వస్తారు, ఎందుకంటే శరణాగతి అయితే అందరికీ ఒక్క తండ్రి వద్దనే లభించనున్నది.

గీతము:- ఓం నమః శివాయ...

ఓంశాంతి. ఈ పాటను పిల్లలు సమయ ప్రతి సమయం వింటారు కూడా మరియు తమ పారలౌకిక పరమపిత పరమాత్మను స్మృతి కూడా చేస్తారు. ఎవరి ద్వారానైతే ఏదో ఒక సుఖం లభిస్తుందో, వారినే ఎల్లప్పుడూ స్మృతి చేయడం జరుగుతుంది. బనారస్ లో శివుని మందిరం ఉంది. అక్కడకు చాలామంది వెళ్తారు మరియు నిరాకార తండ్రిని స్మృతి చేస్తారు. ఎలాగైతే లక్ష్మీ-నారాయణులను అందరూ స్మృతి చేస్తారు, ఎందుకంటే వారి రాజ్యంలో సుఖముండేది, అందుకే రాజా-రాణులకు మహిమ జరుగుతుంది. ప్రపంచమంతా, ఓ గాడ్ ఫాదర్ అని అంటూ స్మృతి చేస్తుంది. వారొక్కరే ప్రపంచమంతటికీ తండ్రి, ఇంకెవ్వరూ ప్రపంచమంతటికీ తండ్రి కాదు, ప్రపంచమంతటికీ తండ్రి నిరాకారుడైన భగవంతుడు, వారొక్కరినే అవతారము అనగా పునః అవతరించినవారు అని అంటారు. ఆ ఒక్క తండ్రికి మాత్రమే తమ సూక్ష్మ లేక స్థూల శరీరము లేదు. బ్రహ్మ, విష్ణు, శంకరులకు కూడా సూక్ష్మ శరీరముంది. వారిని కూడా అవతారము అని అనరు. అవతారము అనే పదం చాలా ఉన్నతమైనది. వారు అందరికీ తండ్రి, అందరికీ సుఖాన్నిచ్చేవారు, పతితపావనుడు. సర్వ మనుష్యాత్మలు ఎవరైతే వస్తారో, వారు మొదట సతోప్రధానములోకి, తర్వాత సతో, రజో, తమోలలోకి వస్తారు. వారు పతితులుగా, దుఃఖితులుగా అవ్వాల్సిందే. పునర్జన్మలనైతే అందరూ తీసుకుంటారు కదా. బ్రహ్మను కూడా మనిషి అని అంటారు, విష్ణువు యొక్క రెండు రూపాలైన లక్ష్మీ-నారాయణులను కూడా మనుష్యులని అంటారు. కావున వారిని కూడా మనము అవతారము అని అనలేము. అవతారము అయితే కేవలం ఒక్కరే. తండ్రి రావడమే పిల్లలకు వారసత్వాన్ని ఇవ్వడానికి వస్తారు. రావడం కూడా, మొత్తం ప్రపంచమంతా పతితంగా అయినప్పుడు వస్తారు. మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, అందరూ గాడ్ ఫాదర్ యొక్క రచన. రకరకాల నామ రూపాలతో అందరూ గాడ్ ఫాదర్ అని తప్పకుండా అంటారు. ప్రతి ఆత్మ యొక్క బుద్ధి ఆ తండ్రిని స్మృతి చేస్తుంది. అలాగని బ్రహ్మ, విష్ణు, శంకరులను స్మృతి చేస్తారని కాదు. బ్రహ్మ, విష్ణు, శంకరులను తండ్రి అని అనరు. తండ్రి అని కేవలం ఒక్క రచయితనే అంటారు. ఎప్పుడైతే సంగమయుగం వస్తుందో, మనుష్యులందరూ పతితంగా అయిపోతారో, అప్పుడు తండ్రి, కల్పము యొక్క సంగమయుగంలో, కలియుగాన్ని సత్యయుగంగా తయారుచేయడానికి అవతరిస్తారు. రచయిత కదా. బ్రహ్మ ద్వారా స్థాపన చేయిస్తారు, శంకరుని ద్వారా వినాశనము, విష్ణువు ద్వారా పాలన చేయిస్తారు అన్నట్లు చూపిస్తారు. రావడం కూడా భారత్ లో వస్తారు. శివరాత్రి కూడా భారత్ లోనే జరుపుకోబడుతుంది. కానీ, శివుని యొక్క నామ, రూప, దేశ, కాలాలు ఏమిటి అనేది తెలియదు! తండ్రి అంటారు, నన్ను తెలుసుకోక సర్వవ్యాపి అని అనేస్తారు. నన్ను చాలా నింద చేస్తారు, ఈ కారణంగా భారతవాసులు పూర్తిగా పతితంగా అయిపోయారు. ఎప్పుడైతే భారత్ లో అందరూ పతిత ఆత్మలుగా అయిపోతారో, అప్పుడు నేను మళ్ళీ వస్తాను. కలియుగంలో పుణ్యాత్ములు, పవిత్రాత్మలు ఎవరూ కూడా ఉండజాలరు. పవిత్ర ప్రపంచంలో పవిత్ర ఆత్మలు ఉంటారు, దానిని సంపూర్ణ నిర్వికారీ ప్రపంచము అని అంటారు. దానితో పోలిస్తే, కలియుగం వికారీ ప్రపంచము. కలియుగం యొక్క అంతిమము మరియు సత్యయుగం యొక్క ఆదిని సంగమము అని అంటారు. ద్వాపరం మరియు త్రేతాలను కలపరు. అంతిమము అనగా మొత్తం పాత ప్రపంచం యొక్క అంతము మరియు కొత్త ప్రపంచం యొక్క ఆది. సత్యయుగం పావన ప్రపంచము, తర్వాత కళలు తగ్గిపోతూ ఉంటాయి. సత్య-త్రేతాయుగాలను కూడా ఒకేలా చూపించరు. తండ్రి అంటారు, నన్ను పిల్లలు నంబరువారుగానే గుర్తించారు - ఈ సమయంలోనే ఇలా అనడం

జరుగుతుంది, ఎందుకంటే మాయ ఎదురుగా నిలబడి ఉంది, పదే-పదే మరపింపజేస్తుంది. మేము బ్రహ్మా పిల్లలము, శివుని మనవలము అని అంటారు. ఇలా అంటూ కూడా మర్చిపోతారు. అజ్ఞానంలో, ఇలాంటి విషయాన్ని ఎప్పుడూ మర్చిపోరు. ఇక్కడ, వారి ఎదురుగానే, మేము బ్రహ్మా పిల్లలము కాము అని అనేస్తారు. పూర్తిగా మర్చిపోతారు. ఎంతగా మర్చిపోతారంటే, ఇంకెప్పుడూ స్మృతి కూడా చేయరు. ఇదొక పెద్ద విచిత్రము. స్వర్గాన్ని తయారుచేసేవారు పరమపిత పరమాత్మ అని మరియు నరకాన్ని తయారుచేసేవారు మాయా రావణుడు అని కూడా భారతవాసులకు తెలుసు. మళ్ళీ రెండు విషయాలనూ మర్చిపోతారు. తండ్రి గురించి తెలియదు, రావణుడి గురించి తెలియదు. శివుడిని పూజిస్తారు మరియు రావణుడిని కాలుస్తారు. కానీ విచిత్రమేమిటంటే, ఎవరినైతే పూజిస్తారో, వారి కర్తవ్యము గురించి, జీవిత చరిత్ర గురించి తెలియదు, మరియు ఏ రావణుడినైతే కాలుస్తారో, అతను ఎవరు అనేది కూడా తెలియదు. మనుష్యమాత్రులలో, యథా రాజా-రాణి తథా ప్రజ, అందరూ వచ్చేస్తారు. అందరూ తుచ్ఛ బుద్ధి కలవారు. తండ్రి అర్థం చేయిస్తారు, ధర్మ స్థాపన చేయడానికి ఇతరులు ఎవరైతే వస్తారో, వారిని పునః అవతరించినవారు అని అనరు. భారత్ లో కేవలం ఒక్క తండ్రి అవతరణ మాత్రమే జరుగుతుంది. కానీ, స్వయం భారతవాసులే మర్చిపోతారు. పరమపిత పరమాత్మునికి పూజ అయితే చేస్తారు కానీ వారు ఎప్పుడు వచ్చారు, ఏం చేసారు, ఏమీ తెలియదు. తండ్రి గురించి గాని, రచన యొక్క ఆదిమధ్యాంతాల గురించి గాని తెలియదు, దేవీ-దేవతల జీవిత చరిత్ర కూడా తెలియదు, అందుకే దుఃఖితులుగా ఉన్నారు. భారతవాసులు మొదట ఎంత సుఖమయంగా ఉండేవారు, పూర్తిగా విశ్వానికి యజమానులుగా ఉండేవారు. ఇప్పుడు ఆ భారతవాసులకు, మేమందరమూ పావనంగా, శ్రేష్ఠాచారులుగా ఉండేవారము అనేది తెలియదు. ఒకవేళ అలా ఉండేవారంటే, మరి అలా ఎలా తయారయ్యారు, ఏమీ తెలియదు, ఇది విచిత్రము. తండ్రి ఎంత స్పష్టం చేసి అర్థం చేయిస్తారు. ఎవరికి అర్థం చేయిస్తారు? నా పిల్లలకు అర్థం చేయిస్తాను. పిల్లల ఎదురుగానే ప్రత్యక్షం అవుతాను. కానీ పిల్లలు కూడా ప్రత్యక్షమయ్యి, మమ్మా-బాబా అని పలికి, మళ్ళీ మర్చిపోతారు. ఇదే విచిత్రము. అజ్ఞాన కాలంలో ఎప్పుడూ తండ్రి, టీచర్, గురువును మర్చిపోలేరు. ఇక్కడ ఈ పారలౌకిక తండ్రి, ఎవరైతే ఇంత గొప్పవారో, ఎవరైతే అన్ని దుఃఖాలను దూరం చేస్తారో, వారిని మర్చిపోతారు, అందుకే, ఆశ్చర్యం కలిగేలా వింటారు, వినిపిస్తారు అని అనడం జరుగుతుంది. అహో మాయ, నీవు ఎంత శక్తిశాలివి. అనంతమైన తండ్రికి చెందినవారిగా అవుతారు, టీచర్ గా భావిస్తూ వారి నుండి చదువుకుంటూ, వారు పతితపావనుడు, సద్గురువు అని పక్కాగా భావిస్తూ, మళ్ళీ ముగ్గురినీ మర్చిపోతారు. ఒక్కరిని మర్చిపోతే, ముగ్గురినీ మర్చిపోయినట్లు. ఒక్కరిని గుర్తు చేస్తే, ముగ్గురూ గుర్తుకొస్తారు, ఎందుకంటే ఈ ముగ్గురూ కంబైండ్ గా ఉన్నారు. స్వయం వారే తండ్రి, టీచర్ మరియు సద్గురువు, అది కూడా ఏక్యురేట్ గా ఉంటారు. వారంటారు, నేను తండ్రిని, మిమ్మల్ని తప్పకుండా మన పరంధామంలోకి తీసుకువెళ్తాను, నేను మీ శిక్షకుడిని, చదివించి మిమ్మల్ని తప్పకుండా రాజులకే రాజులుగా తయారుచేస్తాను, నేను సద్గురువును, పిల్లలైన మిమ్మల్ని నంబరువారు పురుషార్థం అనుసారంగా అందరినీ తప్పకుండా తిరిగి తీసుకువెళ్తాను. ఈ గ్యారంటీ ఇస్తారు. ఇలాంటి తండ్రిని కూడా నడుస్తూ-నడుస్తూ మర్చిపోతారు. మాయ గ్రహచారం ఎలాంటిదంటే, ఈ రోజు బాబా అని అంటారు, రేపు మాకు సంశయం కలుగుతుందని అంటారు. ఇలాగే జరుగుతూ ఉంటుంది. అయితే, కొందరు మళ్ళీ అంతిమంలో వచ్చి వారసత్వాన్ని తీసుకుంటారు. గ్రహచారం తొలగిపోయినట్లయితే వచ్చేస్తారు. డ్రామాలో ఈ విధంగా నిశ్చితమై ఉంది. వినాశనమైతే జరగాల్సిందే, మరి ఎవరి శరణు తీసుకుంటారు? అందరి సద్గతిదాత అయితే ఒక్కరే. వారు అందరినీ శరణులోకి తీసుకునేవారు కూడా, అందరూ వచ్చి తల వంచి నమస్కరించనున్నారు. కానీ, ఆ సమయంలో ఏం చేయగలరు. అప్పుడు ఎలా ఉంటుందంటే, ఇంతమంది గుంపు ఒకేసారి రాలేరు. ఈ ఆట చాలా అద్భుతంగా తయారుచేయబడింది. ఇంత గుంపు వచ్చి ఏం చేస్తారు? ఇక వినాశనం త్వరగా ఎదురుగా వచ్చేస్తుంది. అయితే, నన్ను స్మృతి చేయండి, ఇప్పుడు తిరిగి వెళ్ళాలి అని తండ్రి చెప్పారు అనే శబ్దమైతే వింటారు. ఇకపోతే, కలవడం వలన లాభం ఏముంటుంది. బాబా డైరెక్షన్ ఇస్తారు, ఎవరైనా విదేశాలలో ఉన్నా కూడా, తండ్రిని స్మృతి చేస్తూ ఉన్నట్లయితే, వికర్మలు వినాశనమవుతాయి. అంత మతి సో గతి ఏర్పడుతుంది. అందరికీ సందేశమైతే లభించేదే ఉంది. ఒకే చోట ఇంతమంది ఏమైనా కలవగలరా. కానీ డ్రామా చాలా అద్భుతంగా తయారై ఉంది. తండ్రి వచ్చి ఉన్నారు అని అందరికీ తెలిసిపోతుంది. క్రిస్టియన్లలో అందరూ ఏమైనా పోప్ ను కలుస్తారా. అందరూ చేరుకోలేరు. తండ్రి వచ్చారని, అందరినీ విముక్తులను చేసి తీసుకువెళ్తారని, అంతిమంలో ఇది కూడా అందరికీ తెలిసిపోతుంది. ఎంత పెద్ద వినాశనం జరగనున్నది. రుద్రమాల ఎంత పెద్దది. దానితో పోలిస్తే విష్ణుమాల ఎంత చిన్నది. చెప్పాలంటే, ఈ మాల అంతా విష్ణువుదే. మొట్టమొదటివారు విష్ణువు కదా. మానవాళి యొక్క గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ బ్రహ్మానే. బ్రహ్మానే మళ్ళీ విష్ణువుగా అవుతారు. విష్ణువు యొక్క రెండు రూపాలు, లక్ష్మీ-నారాయణులు. తేడా ఏమీ లేదు. ఇవి చాలా అద్భుతమైన విషయాలు, వీటిని స్మరిస్తూ ఉన్నట్లయితే సంతోషం కూడా ఉంటుంది. బాబా అర్థం చేయించారు - పునః అవతరించినవారు అని కేవలం ఒక్కరినే అనడం జరుగుతుంది, ఎందుకంటే వారికి తమ శరీరం

లేదు, మిగిలినవారందరికీ తమ-తమ శరీరాలు ఉన్నాయి. బాబాకు అయితే శరీరాన్ని అప్పుగా తీసుకోవాల్సి వస్తుంది, మిగిలినవారికైతే తమ-తమ శరీరాలు ఉన్నాయి. అప్పు తీసుకున్న వస్తువు ఇతరులదై ఉంటుంది. ఏ ఆత్మ అయినా, మేము అప్పుగా తీసుకున్నాము అని ఏమైనా అంటుందా. ఆత్మ అయితే, నా శరీరము అని అంటుంది. శివబాబా అయితే, ఇది నా శరీరము అని అనలేరు. పిల్లలకు జ్ఞానం ఇచ్చేందుకు మరియు యోగము నేర్పించేందుకు వారు కేవలం ఆధారము తీసుకుంటారు. బాబా ఆధారము తీసుకున్నారని పిల్లలకు కూడా తెలుసు, అయినా కూడా పదే-పదే మర్చిపోతారు. దేహాభిమానులుగా అయినప్పుడు ఆ గౌరవం మాయమైపోతుంది. లేదంటే, బాబా ఎవరు అన్నది ఒకవేళ తెలిస్తే, వారి ఆజ్ఞపై తప్పకుండా నడుస్తారు. అడుగడుగులో శ్రీమతం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మాయ మరపింపజేస్తుంది. ఒక్కోసారి శ్రీమతంపై, ఒక్కోసారి ఆసురీ మతంపై నడుస్తారు. ఒకసారి అటువైపు భారీగా, ఇటువైపు తేలికగా ఉంటుంది. ఒకసారి వారి మతంపై, ఒకసారి వీరి మతంపై. ఒక్క శివబాబా శ్రీమతంపైనే నడుస్తూ ఉంటే మంచిది, పైకి వెళ్తూ ఉంటారు. కానీ తమ మతంపై కూడా నడుస్తూ ఉంటారు. తండ్రి డైరెక్షన్లు మొదలైనవి ఏవైతే ఇస్తారో, వాటిని తప్పకుండా అమలుపర్చాల్సి ఉంటుంది. ఇక ఏదైనా జరిగితే, డ్రామాలో ఇలా ఉంది అని అంటారు. రాజధాని అయితే స్థాపన అవ్వాల్సిందే, ఇందులో కొద్దిగా కూడా తేడా రాజాలదు. కలవడం కోసమైతే చాలా మంది వస్తారు, మళ్ళీ ఇంటికి వెళ్ళారంటే, ఇక సమాప్తము. పూర్తి నిశ్చయంతో ఏమైనా వస్తారా. కొందరికి 5 శాతం నిశ్చయముంది, కొందరికి 15 శాతం ఉంది. అజ్ఞాన కాలంలో, వీరు మా చిన్నాన్న, మా మామయ్య అని తెలిసినప్పుడు, మళ్ళీ సంశయం ఏమైనా కలుగుతుందా. ఇక్కడైతే మాయ సంశయంలోకి తీసుకొచ్చి పడేస్తుంది. అనగా నిశ్చయం కూర్చునే కూర్చోలేదు. నిశ్చయం కలుగుతూ-కలుగుతూ కూడా మళ్ళీ మాయమైపోతారు. విచిత్రం కదా. వీరొక్కరే తండ్రి, టీచర్, సద్గురువు. ప్రతి ఒక్కరు నంబరువారు పురుషార్థం అనుసారంగా, కల్పక్రితం వలె తీసుకుంటారు. కల్పక్రితం ఎవరు ఎంత వారసత్వాన్ని తీసుకున్నారో, ప్రతి ఒక్కరిదీ అదే పాత్ర నడుస్తూ ఉంది. ఈ సమయంలో బ్రాహ్మణులైన మన మాల తయారవ్వజాలదు, ఎందుకంటే గ్రహచారం వస్తూ ఉంటుంది, అప్పుడు దూరమైపోతారు. అప్పుడు ప్రజా మాలలోకి వచ్చేస్తారు. ప్రజలలో కూడా ఒకసారి ఒకలా, ఇంకొకసారి ఇంకోలా ఉంటారు. మాల అయితే తప్పకుండా ఉంది. రుద్రమాల మరియు విష్ణుమాల - అది ఆత్మిక మాల, ఇది దైహిక మాల. దీనిని అర్థం చేసుకునేందుకు చాలా మంచి విశాలమైన మరియు స్వచ్ఛమైన బుద్ధి కావాలి. శ్రీమతముపై పూర్తి ధ్యానం ఇస్తూ ఉండేటువంటి నమ్మకస్తులు, ఆజ్ఞాకారులు కావాలి. శివబాబాది ఎంత పెద్ద సేవ. పతితపావనా రండి అని అంటారు. బాబా పావన ప్రపంచాన్ని స్థాపన చేస్తారు. అదే మళ్ళీ పతితంగా అవుతుంది. మళ్ళీ దానినే పావనంగా చేయడానికి తండ్రికి రావాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఎంత అద్భుతమైన పాత్ర నడుస్తుంది, అందుకే ఈ సమయంలో పరమపిత పరమాత్మ అభినయిస్తున్న పాత్రకే బలిహారము. నంబరువన్ స్మృతిచిహ్నము ఉన్నదే ఒక్కరిది. ఎవరైతే అంతా చేస్తారో, వారి జయంతినే జరుపుకుంటారు. ఎవరినైతే తయారుచేస్తారో, వారికి ఎంత మహిమ ఉంది. ఇకపోతే, ఈ సమయంలో మనుష్యమాత్రులు ఎవరైతే ఉన్నారో, అందరూ పతితులుగా, భ్రష్టాచారులుగా ఉన్నారు. సత్యయుగంలో శ్రేష్ఠాచారులుగా, పరిస్తానీలుగా ఉండేవారు, ఎంతగా రాత్రికి-పగలుకు ఉన్నంత తేడా ఉంది. ఇప్పుడు మనం శివబాబా నుండి వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఇప్పుడు మనము ఏం జరుపుకుంటాము? జరుపుకోవడం అనేది భక్తి మార్గంలో ఉంటుంది. ఈ సమయంలో శ్రీమతంపై మీరు చాలా పురుషార్థం చేయాలి, సేవ చేయాలి. ఈ ప్రదర్శినీపై అర్థం చేయించేటువంటి చాలా మంచి పద్ధతి వెలువడింది. ఈశ్వరీయ సేవ పట్ల పిల్లలు పూర్తి ధ్యానం ఉంచాలి. ఎవరైతే ఈశ్వరీయ ఖజానాలతో పాలింపబడతారో, వారైతే పూర్తిగా సేవ చేయాలి, తద్వారా త్వరత్వరగా మనుష్యుల కళ్యాణం జరుగుతుంది. అచ్ఛా!

మధురాతి మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎక్కే కళలోకి వెళ్ళేందుకు అడుగడుగులోనూ శ్రీమతంపై నడవాలి. తండ్రిని యథార్థంగా గుర్తించి, దేహీ-అభిమానులుగా అయి, పూర్తి గౌరవాన్ని ఉంచాలి.

2. ఈశ్వరీయ సేవ పట్ల పూర్తి-పూర్తి ధ్యానముంచాలి. స్మృతితో బుద్ధిని స్వచ్ఛంగా మరియు విశాలంగా తయారుచేసుకోవాలి.

వరదానము:- జ్ఞానం యొక్క లైట్ మరియు మైట్ ద్వారా సోల్ కాన్షియస్ (ఆత్మాభిమాని) గా ఉండే స్మృతి స్వరూప భవ

మీ అనాది రూపము నిరాకార జ్యోతి స్వరూప ఆత్మ మరియు ఆది స్వరూపము దేవాత్మ. ఎప్పుడైతే జ్ఞానం యొక్క లైట్-మైట్ ఆధారంతో ఆత్మాభిమాని స్థితిలో ఉండే అభ్యాసముంటుందో, అప్పుడు రెండు స్వరూపాలు సదా స్మృతిలో ఉంటాయి. బ్రాహ్మణులుగా అవ్వడం అనగా జ్ఞానం యొక్క లైట్-మైట్ స్మృతి స్వరూపులుగా అవ్వడము. ఎవరైతే స్మృతి స్వరూపులో, వారు స్వయం కూడా సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టపరుస్తారు.

స్లోగన్:- సాధారణతలో మహానతను అనుభవం చేయడమే మహాన్ ఆత్మగా అవ్వడము.